క్లుప్తంగా

30 వేల మందికి పింఛన్ల పంపిణీ


శింగనమలలో వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ మునికుమార్

శింగనమల: నియోజకవర్గంలో 44,725 మందిగాను బుధవారం తొలిరోజు 30,037 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ నిర్మలాకుమారి తెలిపారు. బుక్కరాయసముద్రం మండలంలో 10,006 మందికిగాను 7,843 మంది, గార్లదిన్నె 7,828 మందికి గాను 5,777 మందికి, శింగనమల మండలంలో 6,559 మందికి గాను 4,833 మందికి, యల్లనూరు మండలంలో 5,696 మందికి గాను 3,996 మందికి, పుట్లూరు మండలంలో 5,826 మందికి గాను 3,744 మందికి, నార్పల మండలంలో 8,810 మందికి గాను 3,844 మందికి పంపిణీ చేసినట్లు వివరించారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం


చెక్కు అందిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.6.80 లక్షల విలువైన చెక్కులను బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 108, 104 వాహనాలను అధునాతన పరికరాలతో రూపొందించిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, కౌన్సిలర్ ఆకుల చిన్ననాగిరెడ్డి, నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి, పేరం ఆది, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి


అరకటివేములలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ యోగానందరెడ్డి

పుట్లూరు: ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ యోగానందరెడ్డి అన్నారు. బుధవారం ఆయన అరకటివేముల, కడవకల్లు గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సచివాలయాల్లో ఆరోగ్య శ్రీ యాప్, ఆయుష్మాన్ భారత్, పింఛన్ల పంపిణీ తదితర కార్యక్రమాల పురోగతిపై ఆరా తీశారు.

కరువు మండలంగా ప్రకటించాలి

పెద్దపప్పూరు: వర్షాలు లేక పంటలు దెబ్బతిన్నాయని మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య, సీపీఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం కోరారు. బుధవారం కొట్టాలపల్లి, నరసాపురం, పెండేకల్లు తదితర గ్రామాల్లో పత్తి, ఆముదం, జొన్న పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంట రుణాలు మాఫీచేసి కొత్త రుణాలను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా మంజునాథరెడ్డి జన్మదిన వేడుకలు


రోగికి పండ్లు అందిస్తున్న నాయకులు

గుంతకల్లుటౌన్: వైఎస్సార్‌సీపీ యువనేత, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సిబి.మంజునాథరెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ యువజన విభాగం నాయకులు ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ గోవింద్‌నాయక్, మాజీ సర్పంచ్ తిక్కస్వామి, నాయకులు సోమిరెడ్డి, వాల్మీకి పవన్, జయరామిరెడ్డి, వంశీయాదవ్ వినోద్‌రెడ్డి, నర్సాపురం బాషా, హనుమేష్, సాయిరెడ్డి, ఆనంద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.
పామిడి: పట్టణంలో బుధవారం గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ యువనేత, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

విద్య, వైద్యానికి జగనన్న పెద్దపీట

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


క్రిష్టిపాడులో సచివాలయం-2 ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని దిగువపల్లెలో బుధవారం నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్య, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మార్చారన్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో పల్లెల్లోనే నాణ్యమైన వైద్యులు సేవలు అందుతున్నాయన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్, 104 వాహన సేవలతో గ్రామీణులకు వైద్యంపై భరోసా దక్కిందన్నారు. గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, ఎంపీటీసీ శేఖర్ నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, పాపిరెడ్డి, వెంకటరామిరెడ్డి, క్రిష్టారెడ్డి, రాజుపుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం
పెద్దవడుగూరు: ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిష్టిపాడులో గ్రామ సచివాలయం-2, ఆర్బీకే భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో స్థానిక సమస్యలపై చర్చించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలని సూచించారు. అనంతరం డీలర్లు ఎదుర్కొంటున్న షార్టేజీ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ నాగభూషణంను అదేశించారు. అనంతరం రైతుల సమస్యలపై ఏడీఏ వెంకట్రాముడు ని అడిగి తెలుసుకున్నారు. పంటల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లో నిర్లక్ష్యం చేయ్యవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ కొట్టాలపల్లి హరినాథరెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, భీమునిపల్లి రామచంద్రారెడ్డి, బీసీ విభాగంనేత వెంకటస్వామిగౌడ్, నాయకులు మల్లీశ్వరెడ్డి, మంజు, సర్పంచ్ శివకృష్ణ పాల్గొన్నారు.

కల్లూరులో ఆక్రమణల తొలగింపు


అక్రమ కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: కల్లూరు పంచాయతీలోని కొండ కింద కొట్టాల సమీపంలో లక్ష్మీనరసింహ ఆలయ మాన్యంలో ఏర్పాటు చేసిన కట్టడాలను అధికారులు బుధవారం తొలగించారు. ఈసందర్భంగా దేవదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ గ్రామంలో 165 సర్వే నంబర్‌లో లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించి 3.47 ఎకరాల భూమి ఉందన్నారు. ఇందులో కొందరు అనుమతి లేకుండా కట్టడాలు నిర్మించారని, నోటీసులు అందించినా స్పందించకపోవడంతో పోలీసులు సాయంతో కూల్చివేశామన్నారు. దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషునాయుడు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి, ఇటుకులపల్లి సీఐ నరేంద్రరెడ్డి, సీఐ అస్రార్‌బాషా, గార్లదిన్నె ఎస్ఐ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

చీనీచెట్ల నరికివేత


నరికిన చీనీచెట్లను పరిశీలిస్తున్న పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం

యల్లనూరు: గరుగుచింతలపల్లిలోని ఓ రైతు పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు 9 చీనీ చెట్లను నరికేశారు. వివరాలు..యల్లనూరు మండలం పెద్దమల్లేపల్లి రెవెన్యూ పొలంలో పుట్లూరు మండలం గరుగుచింతలపల్లికి చెందిన ఓబులయ్య మూడెకరాల్లో 300 చీనీచెట్లు సాగు చేశాడు. మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 9 చీనీచెట్లను నరికివేశారు. విషయం తెలుసుకున్న పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం నరికివేసిన చీనీ చెట్లను పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి


మాట్లాడుతున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే తనయుడు, యువనాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. బుగ్గ గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మతాలు, రాజకీయాలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మునిరెడ్డి, రాజు, కృష్ణారెడ్డి, చాంద్‌బాషా, చంద్రశేఖర్‌రెడ్డి, ఏసుబాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కండి


రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న వైద్యాధికారి ఎల్లప్ప

పామిడి: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రి వైద్యాధికారి ఎల్లప్ప సూచించారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 31 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు ఆయన ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజీకి అవకాశం ఉందని, యువత ప్రతి నెలా రక్తదానం చేసి సహకరించాలని కోరారు. అభయబ్లడ్ డోనర్స్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు

పెద్దవడుగూరు : సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం బుర్నాకుంట, లక్ష్ముంపల్లి గ్రామ సచివాలయాల ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: నార్పల మండలం కేశేపల్లికి చెందిన వీరనల్లయ్య కుటుంబానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. కేశేపల్లికి చెందిన వీర నల్లయ్య ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి భార్య శారద, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3.50 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు తన క్యాంపు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కు అందించారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

పెద్దపప్పూరు: పెన్నానది నుంచి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సెబ్ పోలీసులు పట్టుకున్నారు. ఇసుక తరలిస్తున్న సుంకేసులపల్లికి చెందిన శివకుమార్ రెడ్డి, పసలూరు రవిని అరెస్ట్ చేసి ట్రాక్టర్లను పెద్దపప్పూరు పోలీసులకు అప్పజెప్పామని సెబ్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

'డ్రైల్యాండ్ హార్టికల్చర్'ను సద్వినియోగం చేసుకోవాలి

గార్లదిన్నె: రైతులు డ్రైల్యాండ్ హార్టికల్చర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయభాస్కర్ సూచించారు. బుధవారం ఆయన డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద సాగు చేసిన పండ్లతోటలను పరిశీలించారు. అంతకముందు ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అడిగిన వారందరికీ వెంటనే జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. ఏపీఓ నాంచారమ్మ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కమాండెంట్ గంగాధర్‌రావు


గుంతకల్లులో పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆవోపా నాయకులు

బుక్కరాయసముద్రం: ప్రతి ఒక్కరూ అమరజీవి పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకోవాలని ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కమాండెంట్ గంగాధర్ రావు పేర్కొన్నారు. బుధవారం జంతలూరు సమీపంలోని ఏపీఎస్పీ 14 బెటాలియన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించారన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. బెటాలియన్ అడిషనల్ కమాండెంటెడ్ నాగేశ్వరప్ప, ఏసీ రమణమూర్తి, ఆర్ఎస్ఐలు రాము, నాగేంద్ర, లోకేశ్వరనాయుడు, సీతా రామారావు, సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవం
గుత్తి: పట్టణం బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గుత్తి, గుత్తి ఆర్ఎస్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు, సభ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. సబ్ జైలు ఆవరణలో సూపరింటెండెంట్ మహేశ్వరుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గుత్తి, గుత్తి ఆర్ఎస్ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిశోర్ బాబు, మల్లికార్జున గుప్తా, సుధీర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.
తాడిపత్రి అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక మహాత్మాగాంధీ సర్కిల్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు, యువ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, నాయకులు బాబా, రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
యల్లనూరు: స్థానిక గ్రంథాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ అవరతణ దినోత్సవం సందర్భంగా పొట్టిశ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ప్రకాష్ రెడ్డి అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయ సిబ్బంది రామచంద్ర, పాఠకులు పాల్గొన్నారు.
గుంతకల్లుటౌన్: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెయిన్‌రోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య, అవోపా సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోపాజగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణకు పొట్టిశ్రీరాములు చేసిన త్యాగాలు మరిచిపోలేనివన్నారు. కౌన్సిలర్ కృపాకర్, సోమనాథ్, వేల్పూరి రవి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య పొట్టి శ్రీరాములు త్యాగ నిరతిని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.
పామిడి: పట్టణంలో బుధవారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి పొట్టి శ్రీరాములు చిత్రపటంతో గుత్తిబీసీసీరోడ్డుపై పొట్టి శ్రీరాములు విగ్రహం వరకూ ర్యాలీ చేపట్టారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కవి నారాయణమూర్తి, అధ్యక్షుడు ఉపేంద్ర, మాజీ అధ్యక్షుడు బీవీ రత్నమయ్య, కార్యదర్శి సతీష్‌కుమార్, కోశాధికారి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుభద్రమ్మ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ పీఓ బీ వెంకటనారాయణరెడ్డి, ఉపన్యాసకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో గడప గడపకూ సంక్షేమం


లబ్ధిదారులకు జరిగిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

● ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 29వ వార్డులో గపడగపడకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, వలంటీర్ల పనితీరుపై ఆరా తీశారు. అర్హత ఉన్నా సాంకేతిక కారణాల చేత ఏవైనా ఒకట్రెండు పథకాలు అందని వారి వివరాలను వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా నమోదు చేయించారు. రానున్న రోజుల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారా పేదలకు మరింత మేలు జరుగుతుందని ఆయన తెలియజేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ధర్మవరం రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు త్వరలోనే ఆర్‌యూబీ నిర్మాణం జరుగనుందని ఎమ్మెల్యే చెప్పారు. అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలిచ్చి సొంతిళ్లను నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వచ్చే టీడీపీ, జనసేన పార్టీలను నమ్మిమోసపోవద్దన్నారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, 29వ వార్డు కౌన్సిలర్ జేసీబీ.చాంద్‌బాషా, కమిషనర్ మల్లికార్జున, మెప్మా టీపీఆర్ఓ మోహన్, ఆర్ఓ నాసిర్, ఆర్ఐ ఎర్రిస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ట


విగ్రహాలను ప్రతిష్ఠించిన దృశ్యం

యల్లనూరు: గడ్డంవారిపల్లి ఎస్సీకాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట బుధవారం ఘనంగా జరిగింది. వేకువజామున నుంచి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా స్వాముల విగ్రహాలను ప్రతిష్ఠించారు. టీడీపీ రూ.10 లక్షలు, గ్రామస్తులు రూ.10 చందాలు వేసుకుని ఆలయాన్ని నిర్మించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువనేత ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి స్వాములను దర్శించుకుని పూజలు చేయించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి పింఛన్ సొమ్ము అందజేత


పింఛన్ అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి

పెద్దపప్పూరు: యాడికి మండలం బోగాలకట్టకు చెందిన కిడ్నీ (డయాలసిస్) బాధితుడు అంబటి బ్రహ్మానంద రెడ్డికి బుధవారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి పింఛన్ సొమ్ము రూ.10 వేలు అందించారు. ప్రజాసంక్షేమపాదయాత్రలో బ్రహ్మానందరెడ్డి తన సమస్యను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే అతడికి రూ.10 వేల పింఛన్‌ను మంజూరు చేయించారు.

వ్యక్తి అదృశ్యం


పెద్దయ్య(ఫైల్)

పెద్దపప్పూరు: యాడికి అంకాలమ్మ కాలనీకి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. కాలనీకి చెందిన పెద్దయ్య బుధవారం ఉదయం భార్య ఉమాదేవికి పొలానికి వెళ్తున్నట్లు చెప్పి బయలుదేరాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

రేపు మండల మీట్

గుత్తి రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల మీట్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

రైల్వే క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ విజయం


డెలిగేట్‌గా గెలిచిన దాదా ఖలందర్


నాయబ్ రసూల్


రితీష్‌కుమార్

గుత్తి: గత నెల 19న సికిందరాబాద్ రైల్వే కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు జరిగాయి. గత మంగళవారం రాత్రి సికిందరాబాద్‌లో ఓట్ల లెక్కింపు జరిగింది. గుంతకల్లు డివిజన్ లో 28 డెలిగేట్ పదవులు ఉండగా అన్నింటిలో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ విజయదుందుభి మోగించింది. గుత్తి నుంచి దాదా ఖలందర్(డీజిల్‌షెడ్), నాయబ్ రసూల్(డీజిల్ షెడ్), రితీష్ కుమార్(లోకో పైలెట్) డెలిగేట్లుగా గెలుపొందారు. విజేతలను దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు బుధవారం అభినందించారు.

వంద శాతం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా వంద శాతం జగనన్న ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ డీఈఈ శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో గృహ నిర్మాణాలపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలపై మండలస్థాయి అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ విజయభాస్కర్ పాల్గొన్నారు.

పెన్షనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. టీచర్స్ కాలనీలోని పెన్షనర్స్ భవనంలో జరిగిన సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడిగా కత్తి లక్ష్మీనారాయణరెడ్డి, అధ్యక్షుడిగా పి.సత్యప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా టి.సత్యనారాయణ, కార్యదర్శిగా పి.అశ్వర్థరెడ్డి, ఉప కార్యదర్శిగా కె.రంగయ్య, కోశాధికారిగా పి. వెంకట రామయ్య ఎన్నికయ్యారు.

దిశ యాప్ ఓ వరం

పెద్దపప్పూరు: ఆపదలో ఉన్న వారికి దిశ యాప్ ఓ వరమని యాడికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం యాడికి కస్తూర్బా పాఠశాలలో దిశ యాప్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్‌ను సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయాల్లో వినియోగించుకోవాలని సూచించారు.